హామీలను అమలు చేయాలి

జగిత్యాల రూరల్/కోరుట్ల రూరల్/పెగడపల్లి, జూలై 9: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా మంగళవారం తహసీల్ కార్యాలయాల్లో నాయకులు వినతి పత్రాలు అందజేశారు. జగిత్యాల రూరల్ మండల బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు కర్నె నర్సింహా రెడ్డి, రాము, దశరథం, గంగారెడ్డి, విజయ్, ఆదిత్య, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొడిపెల్లి గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పంచరి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సంకు నరేందర్, మాజీ సర్పంచ్ గుగ్లిల్ల తుక్కారాం గౌడ్, నాయకులు దారిశెట్టి గణేశ్, విఠల్ రాజేందర్‌రెడ్డి, తుక్కారెడ్డి, గంగాధర్, జీవన్, గణేశ్, నర్సయ్య, సతీశ్, తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలో బీజేపీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, నాయకులు పల్లె మోహన్‌రెడ్డి, సంకిటి రవీందర్‌రెడ్డి, పెంట నరేందర్, కొత్తూరి బాబు, తడగొండ అంజి, తిరుమల్, రాజేశం పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కోరుట్ల, జూలై 9: పట్టణంలో పారిశుధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి పరిశీలించారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో నీరు, చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.

రైతులకు అవగాహన

సారంగాపూర్, జూలై 9: మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుకు సంబంధించి వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో తిరుపతి నాయక్, ఏఈవో వెంకటేశ్, ఆదర్శ రైతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ దంపతులకు సత్కారం

ఇబ్రహీంపట్నం, జూలై 9: గోదూర్ గ్రామ పంచాయతీలో మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వర–జగన్‌రావు దంపతులను గ్రామపంచాయతీ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, సిబ్బంది దేవేందర్, అనిల్, ఎంఎల్‌హెచ్‌పీ సౌమ్య, ఏఎన్‌ఎం పద్మ, ఆశ కార్యకర్తలు రాజమణి, విజయ, మానస, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, మహిళా సంఘం వీవో త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

విప్ అడ్లూరి పరామర్శ

ధర్మపురి, జూలై 9: ధర్మపురికి చెందిన కాలసాని హరిబాబు కుమారుడు రాజేందర్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ పరామర్శించారు. అలాగే, నాగారాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం భాస్కర్ రెడ్డి మోకాలు ఆపరేషన్ చేయించుకోగా వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు సంగన బట్ల దినేశ్, రాజేశ్, రవీందర్, చిలుముల లక్ష్మణ్, విజయ్, రాజేశ్ తదితరులున్నారు.

ఆత్మీయ సత్కారం

మెట్‌పల్లి రూరల్, జూలై 9: వేంపేటలో మాజీ ఎంపీటీసీ పుల్ల శేఖర్‌గౌడ్‌ను మంగళవారం మిత్రులు సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మెట్‌పల్లి ప్రైవేట్ పాఠశాలల యజమానుల సంఘం అధ్యక్షుడు పుల్ల ప్రదీప్‌గౌడ్, పల్లి శేఖర్‌గౌడ్, రాజు, అంజిరెడ్డి, సామల్ల గంగాధర్, శ్రీనివాస్‌గుప్తా, శేఖర్, ధర్మరాజు, పురుషోత్తం, జలేందర్, రవి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వెల్గటూర్, జూన్ 9: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. కుమ్మరిపల్లి, వెల్గటూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం మోడల్ స్కూల్, కస్తూర్బాలో విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జగన్నాథం, జయప్రద పాల్గొన్నారు.

పెన్షనర్ల పోస్టు కార్డు ఉద్యమం

జగిత్యాల టౌన్, జూలై 9: కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈనెల 23న కేంద్ర బడ్జెట్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న దృష్ట్యా మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమై ప్రధానితో పాటు కేంద్ర ఆర్థిక మంత్రికి పోస్టు కార్డులపై వినతులు రాసి దరూర్ క్యాంపులో ఉన్న తపాలా డబ్బాలో వేశారు. విజయ్, విశ్వనాథం, పీసీ హన్మంతరెడ్డి, ప్రకాశ్‌రావు, ఎండీ యాకూబ్, రాజేశ్వర్, శివానందం, కండ్లె గంగాధర్, గంగారాం, దేవేందర్‌రావు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు వేడుకలు

కోరుట్ల, జూలై 9: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థినులు గోరింటాకు వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు చేతులకు గోరింటాకు ధరించి ఉత్సాహంగా గడిపారు.

చెరువుల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి

మల్లాపూర్: గొర్రెపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మల్లాపూర్ మండలంలోని చెరువుల పరిశీలన

మల్లాపూర్/కోరుట్ల రూరల్, జూలై 9: నియోజకవర్గంలోని చెరువుల మరమ్మతులపై ప్రత్యేక దృష్టిసారిస్తామని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి గొర్రెపల్లి, మల్లాపూర్, రేగుంట గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో దెబ్బతిన్న చెరువులను పరిశీలించి మరమ్మతుల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని గ్రామాల్లో వర్షాకాలంలో వరద ఉధృతికి రోడ్లు, చెరువులు తెగి పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ దేవానంద్, ఏఈ రాకేశ్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం పరిశీలన

కోరుట్ల రూరల్, జూలై 9: మాదాపూర్ శివారులోని పెద్దవాగుపై నిర్మించిన చెక్‌డ్యాంను ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి పరిశీలించారు. రెండేళ్ల క్రితం భారీ వర్షాలకు చెక్‌డ్యాం కొట్టుకపోయింది. మరమ్మతులు చేయించాలని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించగా ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు ఆదిరెడ్డి, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, ఫిరోజ్, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక మాయం!

- అధికారుల తీరుపై అనుమానం ?
- అధికార పార్టీ నాయకుల 'హస్తం'

స్తంభంపల్లి శివారులో మైనింగ్, రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక కుప్పలు

జగిత్యాల, జూలై 9 (నమస్తే తెలంగాణ): అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను అధికారులు సీజ్ చేశారు. అయితే సీజ్ చేసిన ఇసుకలోంచి కొన్ని ట్రిప్పులను అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు మాయం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. వెల్గటూర్ మండలం స్తంభంపల్లి శివారులో గోదావరి నది నుంచి ఇసుకను తీసి అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారంతో జిల్లా మైనింగ్, రెవెన్యూ అధికారులు కలెక్టర్ సమక్షంలో గత నెల 23న స్తంభంపల్లిలో 700, పాషిగామలో 169 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను నాలుగు చోట్ల సీజ్ చేశారు. రెవెన్యూ అధికారులు టన్నుకు రూ.375 ధర నిర్ణయించి గత నెలలో 28, 29వ తేదీల్లో స్తంభంపల్లి ఎల్లమ్మ గుడి వద్ద వేలం నిర్వహించారు. ఈ క్రమంలో స్తంభంపల్లి, పాషిగామ గ్రామాల వారు గొడవపడడంతో వేలంలో ఎవరూ పాల్గొనలేదు. దీంతో అధికారులు మరో తేదీని నిర్ణయిస్తామని ప్రకటించి అక్కడి నుంచి వెనుదిరిగారు. ఇదే అదునుగా భావించిన కొందరు సీజ్ చేసిన ఇసుకను రాత్రి సమయంలో మాయం చేసినట్టు తెలుస్తున్నది. సుమారు 20 నుంచి 30 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వెల్గటూర్ తహసీల్దార్ ఆర్ శేఖర్‌ను సంప్రదించగా, సిబ్బంది ఎప్పటికప్పుడు ఇసుకను పరిశీలిస్తున్నారు. ఇసుకను తరలించినట్లు తమ దృష్టికి రాలేదని, ఒకవేళ ఎవరైనా తరలిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత నెలలో రెండుసార్లు వేలం వేయగా, ఎవరూ పాల్గొనలేదని, మరోసారి ఈ నెల 10న వెల్గటూర్ తహసీల్ కార్యాలయంలో వేలం వేస్తామన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

- గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల, జూలై 9: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే పరిణామాలపై యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, యువత శ్రద్ధగా చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శీత్లా భవానీ ఆలయాల నిర్మాణానికి కృషి

- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ఉత్సవాల్లో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, జూలై 9: పెగడపల్లి మండలం మద్దులపల్లి, ఏడుమోటలపల్లి తండాల్లో శీత్లా భవానీ అమ్మవారి ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. రెండు గ్రామాల్లోని గిరిజన తండాల్లో మంగళవారం నిర్వహించిన శీత్లా భవానీ వేడుకలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, మద్దులపల్లిలో శీత్లా భవానీ తాత్కాలిక ఆలయం వద్ద వేసిన బోర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, బలరాంరెడ్డి, అనిల్, సత్యనారాయణరెడ్డి, తిరుపతి, కిషన్, మహేందర్, రాజు, బాస్కర్, రాజ్‌కుమార్, తిరుపతినాయక్, చిరునాయక్, భాస్కర్‌నాయక్, జీవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా రాణించేలా చర్యలు

జగిత్యాల, జూలై 9: మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళాశక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలపై సుదీర్ఘంగా సమీక్షించారు. వీసీలో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రఘువరన్, అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లల్లో సదుపాయాల కల్పన

జగిత్యాల/జగిత్యాలరూరల్, జూలై 9: త్వరలోనే డబుల్ బెడ్రూం ఇండ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. నూకపల్లి అర్బన్ కాలనీ, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలోని డబుల్ బెడ్రూం ఇండ్లల్లో సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 32 కోట్లు మంజూరు చేసింది. కాగా, డబుల్ బెడూంర ఇండ్లల్లో డ్రైనేజీలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సెప్టిక్ ట్యాంక్‌లు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంగళవారం ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి చొరవతో రూ. 32 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దసరా నాటికి 2000 ఇండ్లను లబ్ధిదారులు అందజేసేలా కృషి చేస్తామని చెప్పారు. 4500 ఇండ్లల్లో ఇంకా 800 ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఈఈలు రహమాన్, శేఖర్ రెడ్డి, డీఈలు రాజేశ్వర్, మిలింద్, జలందర్, ఏఈలు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కొప్పులను కలిసిన జడ్పీ మాజీ చైర్‌పర్సన్

జగిత్యాల, జూలై 9: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత–సురేశ్ దంపతులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దంపతులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్–స్నేహాలత దంపతులు శాలువాతో సన్మానించారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్ట్

మెట్‌పల్లి, జూలై 9: గంజాయి కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను మంగళవారం మెట్‌పల్లి సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు మాట్లాడుతూ, ఈ నెల 6న సాయంత్రం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మేడిపల్లి(ప) బస్టాండ్ వద్ద ఎస్ఐ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటు వైపు నలుగురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చారు. పోలీసులను గమనించిన ఇద్దరు పరారుకాగా, మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి గుట్టు బయటపడింది. ఈ నెల 8న ఈ ఇద్దరితో పాటు మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మహ్మద్ అజర్‌ను అరెస్టు చేశారు. మైనర్లు కావడంతో ముగ్గురిని కరీంనగర్ జువైనల్ కోర్టుకు తరలించారు. అలాగే, ఈ నెల 9న సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి ఎస్ఐలు అనిల్‌కుమార్, చిరంజీవి సిబ్బందితో కలిసి ఇబ్రహీంపట్నం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ బైక్‌పై మెట్‌పల్లి వైపు వస్తున్న ఇద్దరి యువకులను అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. గంజాయి కేసులో పరారీలో ఉన్నట్లు గుర్తించారు. బైక్‌తో పాటు 750 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసి జగిత్యాల కోర్టులో హాజరుపరుచగా మేజిస్ట్రేట్ జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఇద్దరిని జైలుకు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. రెండు రోజుల వ్యవధిలో ఐదుగురు నిందితులను పట్టుకున్న సీఐ నిరంజన్‌రెడ్డితో పాటు ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి ఎస్ఐలను అభినందించారు.

మత్స్యకార ఫెడరేషన్ చైర్మన్‌ను కలిసిన గంగాధర్

కథలాపూర్, జూలై 9: రాష్ట్ర మత్స్యకార ఫెడరేషన్ చైర్మన్ సాయికుమార్‌ను మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కల్లెడ గంగాధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సాయికుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించినట్లు గంగాధర్ పేర్కొన్నారు.

పదవులు లేకున్నా ప్రజలకు సేవలందించాలి

జమున–స్వామి దంపతులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పెగడపల్లి, జూలై 9: ప్రజాప్రతినిధులు తమ పదవీ కాలం పూర్తయినప్పటికీ, ప్రజలకు సేలందించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పెగడపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన జమున–స్వామి దంపతులకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జమున–స్వామి దంపతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, కొమురెల్లి, సాగర్‌రావు, వెంకట్రావు, ప్రశాంత్, లోకేశ్, రాజేశం, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ అధికారులు

జగిత్యాల రూరల్, జూలై 9: కల్లెడ ప్రాథమిక సహకార సంఘాన్ని నాబార్డ్ అధికారులు మంగళవారం సందర్శించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సందీప్‌రావు, నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉష, ఏజీఎం శ్రీకాంత్, డీడీఎం జయప్రకాశ్, దిలీప్, మొయిన్ పాషా పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

సారంగాపూర్, జూలై 9: వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో లచ్చాలు కోరారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో, బీర్‌పూర్ మండలం కొల్వాయి శివారులో మొక్కలు నాటారు. సారంగాపూర్‌లో నిర్వహించిన వన మహోత్సవంలో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో లచ్చాలు, నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కోరారు. అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుట్ల, జూలై 9: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు, ఉపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, జూలై 9: బండలింగాపూర్ గ్రామంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ గీత కార్మికులతో కలిసి వెయ్యి ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్వర్, ఎఫ్ఆర్వో షౌకత్ అలీ, అధికారులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూలై 9: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో ఎంపీడీవో రామకృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. పైడిమడుగులోని చైతన్య భారతి పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ మ్యాకల శ్రీనివాస్, మహిళలు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఎంపీవో నీరజ, ఎంఈవో గంగుల నరేశం, పంచాయతీ కార్యదర్శి అనూష, మాజీ ఎంపీటీసీ గుగ్లిల్ల ప్రియాంక, నాయకులు గుగ్లిల్ల సురేశ్ గౌడ్, ఉపాధి కూలీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులందరికీ పింఛన్ ఇవ్వాలి

కోరుట్ల, జూలై 9: తెలంగాణలో బీడీలు చుడుతున్న కార్మికులందరికీ ప్రభుత్వం ఆంక్షలు లేకుండా పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు చింత భూమేశ్వర్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూర్య బాలాజీ, జిల్లా అధ్యక్షుడు గంగాధర్ తదితరులున్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

రాయికల్, జూలై 9: ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ చిరంజీవి కోరారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో మంగళవారం డ్రై డే కార్యక్రమం చేపట్టారు. పారిశుధ్య పనులను కమిషనర్ చిరంజీవి పర్యవేక్షించారు. మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చోరీ

కొడిమ్యాల, జూలై 9: మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఎస్ఐ సందీప్, ఈవో ఉడుతల వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయంలో సోమవారం పూజలు చేసిన అర్చకులు సాయంత్రం తాళం వేశారు. మంగళవారం ఉదయం ఆలయాన్ని శుభ్రం చేయడానికి ముందు ఉన్న గేట్లు ఓపెన్ చేయగా లోపల ఆలయ, ఈవో కార్యాలయ తలుపులు తెరిచి ఉన్నాయి. గమనించిన సిబ్బంది ఈవో, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సందీప్ జగిత్యాల నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. ఆలయ మండపంలో స్వామి వారి విగ్రహానికి ఉన్న 12 పుస్తెలు, రెండు గొలుసులు, అమ్మవారి కాసుల పేరు ఎత్తుకెళ్లినట్లు ఈవో వెంకన్న తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

వెల్గటూర్, జూలై 9: మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన రంగం పూజిత (19) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. పూజిత మంగళవారం కరీంనగర్‌లోని ఓ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందింది. ఇంటికి వచ్చి తర్వాత ఆత్మహత్య చేసుకున్నది. తండ్రి రవి బతుకు దెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లాడు. ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి వివరాలు సేకరించారు. కాగా, పూజిత ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

జగిత్యాల అర్బన్, జూలై 9: మున్సిపల్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజలు సమస్యలపై అర్జీలను చైర్‌పర్సన్, కమిషనర్ స్వీకరించారు. కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ స్వామి తిరుకల్యాణం

సారంగాపూర్, జూలై 9: రేచపల్లి గ్రామంలోని జగన్నాథ స్వామి ఆలయ ఆవరణలో శ్రీభూదేవీ, నీళాదేవీ సమేత జగన్నాథ స్వామి తిరుకల్యాణ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్జియార్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం భక్తులకు జోగినిపల్లి రాజేశం–లక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన